www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 27 సెప్టెంబర్ 2025

5

కాకినాడ

రెండు ప్రభుత్వ ఉద్యోగాల విజేత విజయలక్ష్మి

ప్రజాశక్తి- పెద్దాపురం

మెగా డిఎస్సిలో పెద్దాపురానికి చెందిన పోకనాటి విజయలక్ష్మి రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. పిజిటి తెలుగులో 15వ ర్యాంకు, టిజిటి తెలుగులో 28వ ర్యాంకు సాధించి ఆమె ప్రతిభను చాటుకున్నారు. 17ఏళ్ల వయసులో వివాహం, కుటుంబ బాధ్యతలు, పిల్లల సంరక్షణ వంటి ఎన్నో అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న దృఢ సంకల్పం ఆమెను విజయపథంలో నడిపించింది. ఇంట్లోనే స్వయంగా కోర్సులను అభ్యసిస్తూ కష్టపడినట్టు విజయలక్ష్మి తెలిపారు.

'స్థానిక సమరం'పై సందిగ్ధం

- మూడు నెలల ముందే అని ప్రచారం
- జనవరిలో నిర్వహించేందుకు సన్నాహాలు.!
- ఆశావహుల్లో ఉత్సాహం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. వచ్చే జనవరిలోనే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల సంఘం ఎన్నికల ఫ్రీ షెడ్యూల్‌ను ప్రకటించింది. వాస్తవానికి మార్చి నెల వరకూ ఇప్పుడున్న ప్రజా ప్రతినిధులకు గడువు ఉంది. కానీ ముందస్తుగానే ఎన్నికల జరిపేస్తామంటూ చంద్రబాబు నిర్ణయం తీసేసుకున్నారు అన్నట్టు కూటమి నేతలు చెప్పుకుంటున్నారు. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఆ శాఖకు ప్రాతినిథ్యం వహిస్తున్న పవన్ కల్యాణ్ గానీ ముందస్తు స్థానిక సంస్థల ఎన్నికలపై ఎటువంటి అధికారిక ప్రకటనా చేయలేదు. కానీ అదిగో ఇదిగో అంటూ జనవరిలో ఎన్నికలు పెట్టేస్తున్నారంటూ పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్నాయి.

కాకినాడ జిల్లాలో 21 మండలాల పరిధిలో 412 గ్రామాలు ఉండగా 385 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 4,328 వార్డులు ఉన్నాయి. సుమారు 430 ఎంపిటిసి స్థానాలు, 20 జెడ్‌పిటిసి స్థానాలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఇసి నీలం సాహ్ని ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా అధికారులు సన్నద్ధం కావాలని కూడా ఆదేశాలు వచ్చాయి. దీంతో అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని, అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15 లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను తయారు చేయాలని, నవంబర్ 1 నుంచి 15 లోగా ఎన్నికల అధికారులు నియామకం, డిసెంబరు 16 నుంచి 30 లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు, డిసెంబరు 15 లోగా రిజర్వేషన్ల ఖరారు, అదే నెల చివరిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు, వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికల నిర్వహణ, నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రాథమికంగా షెడ్యూల్ ఖరారు చేశారు.

ఎన్నికలు జరుపుతారా..?

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఇంకా 6 నెలల సమయం ఉంది. అయితే అప్పటిలోగా ఎన్నికల నిర్వహణపై ఇసి కసరత్తు చేస్తోంది. షెడ్యూల్ కంటే మూడు నెలల ముందుగానే ఎన్నికలు పెట్టేస్తున్నట్లుగా ప్రచారం ఊపందుకున్న నేపథ్యంలో ఆశావహులు ఉత్సాహం చూపుతున్నారు. ఆసక్తి ఉన్న వారంతా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇంకా రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభం కాకుండానే అప్పుడే తమకే పోటీ చేసే అవకాశం వస్తుందంటూ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఇప్పటి నుంచే ఆర్థిక అవసరాలపై దృష్టి సారిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసలు సాధారణ సమయంలోపు ఎన్నికలు నిర్వహిస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ప్రభుత్వంపై గ్రామీణ స్థాయిలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గ్రామాల్లో పారిశుధ్య సమస్య వేధిస్తోంది. కూటమి ఏడాదిన్నర పాలనలో అభివృద్ధి జాడ కనిపించడం లేదు. రహదారులు నేటికీ అధ్వానంగానే ఉన్నాయి. మొదట్లో కొన్ని ప్రాంతాల్లో రహదారులకు గోతులు పూడ్చినప్పటికీ అవీ మళ్లీ యథాస్థానానికి వచ్చేశాయి. రైతులకు యూరియా సరఫరాలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నడూ లేని విధంగా గ్రామీణ రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. దీంతో రైతులంతా ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారు. చంద్రబాబు తీరును తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. మరోవైపు ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధికి పూర్తిగా గండి పడింది. దీంతో తీవ్ర ఆగ్రహ జ్వాలలు కనిపిస్తున్నాయి. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల్లేక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆడబిడ్డ నిధి ఇవ్వడం లేదు. సూపర్ సిక్స్ అంటూ ప్రచారం చేసుకున్న కూటమి కొన్ని హామీలను మాత్రమే అమలు చేసింది. కార్మిక చట్టాలను, వారి హక్కులను కాలరాస్తూ పని గంటల పెంపు తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో కార్మిక వర్గం ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడుతోంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు సైతం సర్కారు విధానాలను వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధనేతర పనుల వల్ల బోధన పనులు పక్కన పోతున్నాయని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి పట్టడం లేదు. ఇలా ఏడాదిన్నర పాలనపై అన్ని వర్గాల ప్రజలూ తీవ్ర అసంతృప్తి, ఆగ్రహ జ్వాలలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలకు చంద్రబాబు ముందస్తుగానే వెళ్తారా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత చంద్రబాబు పాలనను చూసుకుంటే ఏనాడూ సమయానికి స్థానిక ఎన్నికలను నిర్వహించలేదు. 6 నెలల నుంచి ఏడాది కాలం పాటు ప్రత్యేక అధికారుల పాలనలోనే ఆయన గడిపారు. ఇప్పుడు కూడా అదే పంథాను అనుసరిస్తారన్న చర్చలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తారనే అభిప్రాయం గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఉంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే పలుచోట్ల ఓటమి ఖాయంగా కూటమి భావిస్తుంది. ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా ఉండాలంటే మరి కొంతకాలం ఎన్నికలకు దూరంగా ఉండాలని కొందరి కూటమినేతల అభిప్రాయంగా వినిపిస్తోంది.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రంలో రజకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు మాట్లాడారు. రాష్ట్రంలో రజకులు, రజక మహిళలపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టేందుకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రజకుల ఆస్తులు, ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్ను పడిందని వాటికి రక్షణ చర్యలు చేపట్టాలని, రజక వృత్తిదారులకు దోబీ ఘాట్లు నిర్మించి ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, రజక వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానన్న ప్రభుత్వ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వానపల్లి గంగాధరం, పేట అప్పారావు, పోలిపల్లి శీను, మద్ది కనకరాజు, బాబూరావు, శోభన్ బాబు, నాగేష్, నాగేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోనేటి రాజు

ధాన్యం కొనుగోళ్లపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కాకినాడ

ఖరీఫ్ 2025-26 సీజన్‌లో రైతు సేవా కేంద్రాలు(ఆర్ఎస్‌కె) ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులు అవగాహన పెంపొందించుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ అధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని విధాన గౌతమి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ధాన్యం కొనుగోలు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు జెసి రాహుల్ మీనా రెవెన్యూ, వ్యవసాయం, సహకార, ట్రాన్స్ పోర్ట్ అధికారులు కలిసి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్‌లో పౌరసరపరాల సంస్థ ద్వారా ధాన్యం కొనుగోలుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, క్షేత్రస్థాయిలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు అమలు చేయడం, కనీస మద్దతు ధర, గోనె సంచులు, మండల స్థాయి ధాన్యం కొనుగోలు కమిటి ఏర్పాటు, కస్టోడియన్ అధికారుల నియామకం, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా రైసుమిల్లులకు తరలింపు, ఈ- క్రాప్ బుక్ కింగ్ వంటి అంశాలపై జేసీ రాహుల్ మీనా మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లాలో 269 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలోని అన్ని అంశాలపైన క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని జెసి అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి ఆర్ఎస్‌కెలోనూ అవసరమైన సిబ్బంది, తేమ శాతం యంత్రాలు, గోనె సంచులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దళారులు, మధ్యవర్తులు ప్రమేయం లేకుండా, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా రైతు పండించిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర పొందేలా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు విస్తత అవగాహన కల్పించాలని జెసి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవల నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, జిల్లా సహకార అధికారి బీ.శ్రీనివాస రెడ్డి, లీగల్ మెట్రాలజీ డిసి ఎన్.జనర్ధనరావు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న జెసి రాహుల్ మీనా

చంద్రబాబు, బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

సినీ నటుడు బాలకృష్ణ అసెంబ్లీలో మాజీ సిఎం వైఎస్.జగన్‌పై చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, సినీ నటుడు బాలకృష్ణ క్షమాపణ చెప్పాలని వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అసెంబ్లీలో స్పీకర్‌ను, మంత్రిని అగౌరపరిచి మాట్లాడడం చూస్తే శాసనసభకు ఇటువంటి ఎంఎల్ఎను ఎన్నుకున్న ప్రజలు నవ్వుకునే పరిస్థితి కనిపించిందన్నారు. ఎన్‌టిఆర్ తనయుడిగా బాలకష్ణ చేసిన వ్యాఖ్యలు గౌరవప్రదంగా లేవన్నారు. ఎన్‌టిఆర్ పరువు తీసిన ఘనత బాలకృష్ణకే దక్కుతుందన్నారు.

'తెలుగు డైవర్షన్ పార్టీ'

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తెలుగుదేశం పార్టీని తెలుగు డైవర్షన్ పార్టీగా మార్చేశారని ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ గురువారం అసెంబ్లీ, శాసనమండలిలో జరిగిన చర్చలేనని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం గైగోలుపాడులోని వైసిపి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. మెడికల్ కళాశాలల గురించి శాసనమండలి చైర్మన్ ఎన్ని సంవత్సరాలకు ఈ విధానం అని ప్రశ్నిస్తే ఆరోగ్యశాఖ మంత్రి 33 ప్లస్ 33 అని బదులు ఇచ్చారని నేరుగా 66 సంవత్సరాలని చెప్పకుండా ఇలా తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. ఈ విషయం బయటకు వస్తే ఆందోళన జరుగుతుందని డైవర్షన్ రాజకీయాలు ప్రారంభించారని విమర్శించారు.

వినియోగదారుల శ్రేయస్సే సూపర్ బజార్ లక్ష్యం

ప్రజాశక్తి-కాకినాడ

ది కాకినాడ కన్స్యూమర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ (సూపర్ బజార్) వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తోందని, అందులో భాగంగా ఈ ఏడాది మార్చి నాటికి రూ.28.35 లక్షల లాభం వచ్చిందని సూపర్ బజార్‌చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం 62వ మహాజన సభ సూపర్ బజార్ సంస్థ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజార్ సిబ్బంది ఎంతో కష్టించడం వల్లే లాభాలను సాధించిందన్నారు. గత ఏడాది దీపావళి సందర్భంగా సూపర్ బజార్ ఏర్పాటు చేసిన రెండు స్టాల్స్ ద్వారా రూ.9 లక్షల 17 వేల బాణసంచాను అమ్మినట్టు తెలిపారు. ఈ ఏడాది కూడా సిబ్బందికి 20 శాతం బోనస్ ప్రకటించి ప్రభుత్వం చెల్లించే టాక్స్ రిబేటు పొందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా సూపర్ బజార్లో విక్రయిస్తున్న వస్తువులకు ప్రత్యేక ఆఫర్లు, నాణ్యత కల్పించి, తగ్గింపు ధరలు ఇచ్చి ఖాతాదారుల మన్ననలను పొందుతున్నామని చైర్మన్ ప్రెసింగి చెప్పారు. సంస్థ సిఇఒ వి.శివాజీ గణేష్ మాట్లాడుతూ 1,413 మంది సభ్యులతో నాలుగు బ్రాంచ్‌లలో నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసి సంస్థ ఆర్థిక పరిపుష్టికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు మన్నే నాగేశ్వరరావు, యాళ్ల పట్టా రామయ్య, బత్తిన పైడిరాజు, ముమ్మిడి పవన్ కుమార్, డివివి ప్రసాద్, బి.బాలకృష్ణ, డివి.ఆదినారాయణ, ఎబివిటి.నమశ్శివాయ, జి.సుబ్రహ్మణ్యం చౌదరి, ఎం.శివరామ్ ప్రసాద్ ఎన్నికయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

ప్రగతిలో మూడు రోజుల వర్క్‌షాప్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీముద్ర ఫ్రై లిమిటెడ్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ సిమ్యూలేషన్ అంశంపై వర్క్‌షాప్ నేటితో ముగిసిందని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న గిరీష్ గుప్తా మాట్లాడుతూ నేటి పోటీ సమాజంలో నూతన ఆవిష్కరణలు ముఖ్యమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరేష్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ ద్వారా మ్యాట్ ల్యాబ్‌లో వివిధ అధునిక మెళుకువలను విద్యార్థులకు నేర్పించి, వారితో సాధన చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగాధిపతి కెవి.దుర్గాప్రసాద్, డైరెక్టర్ మేనేజ్‌మెంట్ ఎంవి.హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, కె.సత్యనారాయణ, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

29న పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 29న సోమవారం ఉదయం 11 గంటలకు పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించే ఈ సాధారణ సమావేశంలో జెండాలోని 21 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటలకు కాంట్రాక్టు కమిటీ సమావేశంలో అజెండాలోని 25 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. సమావేశానికి వార్డు సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు.

నిధులు పట్టణాభివృద్ధికే ఉపయోగించాలి

ప్రజాశక్తి- సామర్లకోట

జీరో అవర్‌లో కౌన్సిలర్లు సమస్యలపై అధికారులను ముక్తకంఠంతో నిలదీశారు. సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఇన్చార్జి మున్సిపల్ చైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు మైకులు పని చేయలేదు కౌన్సిల్ హాల్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని మైకులు సరిగా పనిచేయడం లేదని కౌన్సిలర్ కూర్చునే కుర్చీలు టేబుల్స్ కూడా శుభ్రం చేయలేదని మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బందిపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు పది నిమిషాలు అనంతరం బ్యాటరీలు తెచ్చి మైకులలో వేయడంతో సమావేశాన్ని ప్రారంభించారు. తొలుత కౌన్సిలర్ కారణం రాజకుమార్ తన వార్డులో పారిశుధ్య సమస్యను సెల్‌ఫోన్‌లో రికార్డ్ చేసి వీడియోలు ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ సునేత్రాదేవికి చూపించారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులను పట్టణాభివద్ధికే వినియోగించాలని మున్సిపల్ కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, పిట్టా సత్యనారాయణ కరణం రాజ్ కుమార్, సేపేని సురేష్ డిమాండ్ చేశారు. కౌన్సిలర్లు కరణం రాజ్ కుమార్, నేతల హరిబాబు, పిట్టా సత్యనారాయణ, కాళ్ల శ్యామల, పాలిక కుసుమ చంటిబాబు, పిల్లాడి సత్యవతి, రెడ్డి లోవ కుమారి, కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు తదితర సభ్యులు వార్డులలో సమస్యలను అధికారుల దష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్‌గా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ యార్లగడ్డ జగదీష్ చేసిన రాజీనామాను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి చైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కోర్టు కాంప్లెక్స్‌లోని బార్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని 7వ అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళిశ్వరి ప్రారంభించి రక్తదానం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తటవర్తి సత్యనారాయణ, కార్యదర్శి వల్లి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది రక్తదానంలో పాల్గొన్నారు. రోటరీ సభ్యులు చౌదరి, తోలాపి, గంగాధరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమానికి తోడ్పాటు అందించారు.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం గ్రామ దేవత మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని మాలధారులు అధిక సంఖ్యలో కలశాలతో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారను. దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు.

ఆవిష్కరణలను పరిశీలిస్తున్న అనుబాబు

సాంకేతిక ఆవిష్కరణల ప్రదర్శన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలులో ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద మూడు రోజులపాటు జరిగే సాంకేతిక విద్యా ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు శుక్రవారం విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించారు. శుక్రవారం ఉదయం ప్రారంభమైన 24 గంటల హ్యాకథాన్ శనివారం ఉదయం వరకూ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నెలకొన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకే ఈ సాంకేతిక ఉత్సవాలు లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ, డైరెక్టర్ బుర్రా అఖిలేష్, డిప్లొమా ప్రిన్సిపల్ డాక్టర్ వైవిఎన్.రాజశేఖర్, డీన్ డాక్టర్ ఎస్.కొండలరావు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదాయ వనరులపై అవగాహన ఉండాలి

గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శుక్రవారం పలుచోట్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాజులూరు గ్రామాల్లో మెరుగైన సేవలు అందించడంలో పంచాయితీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎంపిడిఒ జె.రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో ఎంపిపి మాత భారతి అధ్యక్షతన నిజంగా ఎంపిడిఒ రాంబాబు ట్రైనీలు సూరిబాబు, కె.ఈశ్వరి, శ్రీనివాసులు మాట్లాడుతూ పంచాయితీలకు ఏ విధమైన ఆదాయం వస్తుంది, ఏయే విభాగాలకు ఖర్చు చేయాలి, ఎంత ఆదాయం కావాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. పంచాయితీకి అవసరమైన ఆదాయం, పంచాయితీలు ప్రజలకు అందించే సేవలు పాఠశాలలు, అంగన్‌వాడీల తాగునీటి సరఫరా, రహదారులు, వీధి దీపాల నిర్వహణ, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదాయం అవసరమని తెలిపారు.

కోటనందూరు గ్రామాల్లో ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలని ఎంపిడిఒ పి.వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శుల సంపద సృష్టించే మార్గాలపై రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పనులను సకాలంలో వసూలు చేయడం, ఖాళీగా ఉన్న పంచాయతీ స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం, ఖాళీ స్థలాలను అద్దెకివ్వడం ద్వారా పంచాయతీల ఆదాయాన్ని పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎస్.జైరామ్, టి.బుచ్చిరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జగ్గంపేట పంచాయితీల్లో ఆదాయ వనరులు ఏవిధంగా సమకూర్చుకోవాలి అనే విషయాలపై కార్యదర్శులకు, సర్పంచ్ లకు శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ ఎంపిడిఒ సత్యనారాయణమూర్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్థదర్శులు జి.శివ, వై.గణేష్ బాబు, వై.నరసింహమూర్తి, పి.నూకరాజు, జి.రమేష్ బాబు పాల్గొన్నారు.

పెద్దాపురం శిక్షణా తరగతుల్లో పంచాయితీల ఆదాయ వనరులను పెంపొందించే మార్గాలను సవివరంగా చర్చించారు. డిఎల్‌డిఒ శ్యామల, ఎంపిడిఒ కెవి.సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని గ్రామ పంచాయితీల ఆర్థిక బలోపేతానికి అనుసరించవలసిన పద్ధతులపై సూచనలు చేశారు.

పెద్దాపురంలో శిక్షణలో పాల్గొన్న సర్పంచులు, కార్యదర్శులు

కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

ఆదిత్యలో అన్వేక్ష-2025 కార్యక్రమం

ప్రజాశక్తి-కాకినాడ

ఆదిత్య డిగ్రీ కళాశాల బిసిఎ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో అన్వేక్ష-2025 కార్యక్రమం నిర్వహించినట్టు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. డేటా సైన్స్ విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈరోజు ప్రపంచం మొత్తం డేటా సైన్స్ నిపుణుల కోసం ఎదురు చూస్తోందన్నారు. ప్రతి రంగంలో డేటా అనాలిసిస్ అవసరమవుతోంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఈ కోర్సును పట్టుదలతో నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. మేకిన్ ఇండియాలో యువ భాగస్వామ్యం ప్రధానమన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డేటా సైన్స్ ఎన్‌టిటి అసోసియేట్ డైరెక్టర్ ఎం.అరవింద్ కిరణ్ మాట్లాడుతూ డేటా సైన్స్ విద్యార్థులు పైథాన్, ఎస్‌క్యూఎల్, మిషన్ లెర్నింగ్, టూల్స్‌పై దష్టి పెట్టాలి. ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లతో అనుభవం పెంచుకోవాలి. శ్రమతో సిద్ధమైతే ఉద్యోగాలు తప్పక సాధ్యమే అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డేటా సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎస్ఎన్.కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

వృద్ధురాలు అదృశ్యం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో ముగ్గళ్లకు చెందిన అమలదాసు మంగ(70) అదృశ్యమైందని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మంగ ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి ఆమె తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు 9440904832, 9440904829 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

చెరువులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలో చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక సూర్యుడు చెరువులో కలువ పూల కోసం నిమిత్తం మడ బాల వీర్రాజు (34) దిగి గల్లంతయ్యాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది పోలీసులు గాలించి వీర్రాజు మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

కపిలేశ్వరపురంలో చోరీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురంలోని చప్పిడి శ్యాంప్రసాద్ ఇంటిలో జరిగిన చోరీలో 25 గ్రాముల బంగారం, 32 తులాల వెండి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు పోయినట్లు అంగర ఎఎస్ఐ ఆర్. సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక గ్రామానికి చెందిన చప్పిడి శ్యాంప్రసాద్ ధనలక్ష్మి దంపతులు మంగళవారం బంధువులు ఇంటికి వెళ్లారు. గురువారం సాయంత్రం ఇంటికి తిరిగి రాగా తలుపు తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టి బంగారం, వెండి, అపహరించుకుపోయారు. శుక్రవారం మండపేట సిఐ దొరరాజు ఆధ్వర్యంలో జిల్లా క్లూస్ టీం సంఘ టన స్థలంలో వేలిముద్రలు సేకరించారు. చప్పిడి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో మూడు షాపులు దగ్ధం

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరంలోని రత్నగిరిపై శుక్రవారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు షాపులు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రత్నగిరిపై పశ్చిమ రాజగోపురం సమీపంలో కొన్ని ప్రయివేటు షాపులు ఉన్నాయి. ఒక యజమాని ఈ షాపులు వెనుక అనధికారికంగా గొడౌన్‌ను నిర్వహిస్తున్నారు. అందులో ఫ్రిజ్, ఇతర ప్లాస్టిక్ వస్తువులను ఉంచాడు. విద్యుత హెచ్చుతగ్గుల కారణంగా ఈ గొడౌన్‌లో శుక్రవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే దేవస్థానం ఆలయ అధికారులు, సెక్యూరిటీ వెంటనే అక్కడికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో గొడౌన్‌తో పాటూ పూల దుకాణం, మరో కాఫీ షాపు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.10లక్షల వరకూ నష్టం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పెద్దాపురం ఆర్‌డిఒ శ్రీరమణి, తహశీల్దార్ తాతారావు, సత్యదేవ ఆలయ ఇఒ వీర్ల సుబ్బారావు ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు.

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - రాజానగరం

పాతనామవరంలో వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ జివివి సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు పాతనామవరం గ్రామానికి చెందిన సయ్యద్ బహీరుద్దీన్ పాయకరావుపేట చెందిన సయ్యద్ హీరా(22)తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. పెళ్లి జరిగిన నాటి నుంచి కట్నం కోసం వేధిస్తున్నారని సయ్యద్ హీరా తల్లి వద్ద తరచూ బాధపడేది. దీంతో తల్లి షేక్ వల్లి ఈనెల 21న ఆమెకు సర్ది చెప్పింది. అయితే ఈ నెల 25వ తేదీ గురువారం రాత్రి హీరా చనిపోయింది అని అల్లుడు సయ్యద్ బహీరుద్దీన్ ఫోన్ చేసి చెప్పడంతో వల్లీ హుటాహుటిన పాతనామవరం వచ్చింది. అల్లుడైన సయ్యద్ బహీరుద్దీన్, అతని తల్లి సయ్యద్ హముదున్నీషా, సాహిత్, సహీర్, మామ బిజీ కట్నం కోసం వేధించి తన కుమార్తెను హత్య చేశారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేసున్నామని ఎస్ఐ తెలిపారు.

తాగునీటి కోసం నిధుల విడుదల

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.3.60 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ విజ్ఞప్తిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ నిధులు విడుదల చేసింది. త్వరితగతిన తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. సమస్యపై తక్షణం స్పందించి, నిధులు విడుదల చేసినందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్‌కి ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కోరుకొండ, గాదరాడ, బొల్లెద్దు పాలెం, రాజానగరం మండలంలో ముక్కినాడ, మల్లంపూడి, దివాన్ చెరువు, తోకాడ. సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం, రామచంద్రపురం, చినకొండేపూడి, కూనవరం లో తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు.

సొసైటీలో పారదర్శక సేవలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రైతులకు, సభ్యులకు కావాల్సిన అన్ని సేవలు సొసైటీలో ఆన్ లైన్ ద్వారా, పారదర్శకంగా జరుగుతున్నాయని చివటం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్ ముళ్లపూడి చినవెంకటపాండురంగారావు తెలిపారు. శుక్రవారం సొసైటీ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సొసైటీ సుమారు రూ.66 లక్షల లాభంలో ఉందన్నారు. సభ్యులు తమకు సంక్రమించే పది శాతం డెవిడెండ్‌కు బదులుగా సొసైటీకి సొంత భవనం, కళ్యాణ మండపం వంటి నిర్మాణాలు చేపట్టమని కోరినట్లు తెలిపారు.

యానాం వార్తలు

మత్స్యశాఖ కార్యదర్శి మణికందన్‌కు సమస్యలు వివరిస్తున్న మహిళలు

యానాంలో మత్స్యశాఖ కార్యదర్శి పర్యటన

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ డి.మణికందన్ శుక్రవారం యానాంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సావిత్రి నగర్‌లో ఫిషింగ్ హార్బర్‌ను ఆయన సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు వారి సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం పెండింగ్ సమస్యలపై అధికారులతో సమీక్షించారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ అంకిత్ కుమార్, మత్స్యశాఖ అధికారి డి.గొంతియ్య, పిడబ్ల్యుడి ఇఇ కాళ్ల నాగరాజు, ఎస్ఐ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

యువకుని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

యువకుని అదృశ్యంపై యానాం పోలీస్ స్టేషన్లో కేసు నమోదయ్యింది. ఎస్ఐ కట్టా సుబ్బరాజు వివరాల ప్రకారం... కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పటవల గ్రామానికి చెందిన పేరాబత్తుల మనోహర్ ఈ నెల 18న ఇంట్లో నుండి వెళ్లిపోయాడని ఎంత వెతికినా దొరకకపోవడంతో చుట్టూ ప్రక్కల పోలీస్ స్టేషన్‌లతో పాటు యానాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. యానాం బాలయోగి వారధి సమీపంలో దొడ్డి గంగమ్మ ఆలయం వద్ద తన బైక్, సెల్‌ఫోన్ పెట్టి అదృశ్యమయ్యాడన్నారు.

ప్రజలకు ప్రభుత్వం దీపావళి కానుక

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ ద్వారా దీపావళి కానుకగా ఉచితంగా ఐదు కిరాణా సామాగ్రితో కూడిన కిట్లను ప్రభుత్వం పంపిణి చేయనుంది. దీనిలో పంచదార 2 కేజీలు, ఆయిల్ 2 కేజీలు, కందిపప్పు కేజీ, రవ్వ అర కేజీ, మైదా అర కేజీ కిట్లను ఆయా రేషన్ దుకాణాల్లో అన్ని రేషన్ కార్డులు వారికి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోషణ మహా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్వస్థ్ నారీ ఆరోగ్య శిబిరం వద్ద ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మానసా దేవి పౌష్టికాహారంపై గర్భిణులకు తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానసాదేవి మాట్లాడుతూ గర్భవతులు తల్లులు పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని, పిల్లలకు తల్లిపాలు ప్రాముఖ్యమని అన్నారు. ఈ శిబిరంలో గర్భవతుల తల్లులు ఉపయోగించాల్సిన పౌష్టికాహార స్టాల్ అందరినీ ఆకర్షించాయి. వినుకొండ అమ్మాజీ పాల్గొన్నారు.

పట్టణంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అమత రావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం అసంక్రమిత వ్యాధులపై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు కీసర బాలికల ఆరోగ్య పరీక్షలు ఆయుష్ సేవలు చిన్నపిల్లల ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో కాకినాడ జిజిహెచ్ జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రత్యూష పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అమత రావు వైద్య సేవలను అందించారు. ఈ శిబిరంలో సుమారు 235 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఆదిత్యలో మహిళా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన కబడ్డీ ఫైనల్ పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో హోరాహోరీగా సాగాయి. కొద్ది రోజులుగా హాస్ట్ విద్యార్థినులకు నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొంది ఫైనల్‌కు చేరిన ఇరు జట్ల మధ్య నిర్వహించిన కబడ్డీ పోటీలు ఎంతో హోరాహోరీగా సాగాయియ. ఈ పోటీల్లో ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు యువతకు ఎంతో ముఖ్యం అని, క్రీడా పోటీల వల్ల పోటీ తత్వం స్నేహభావం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్‌ఛార్జి జి.హరీష్ రెడ్డి, వార్డెన్ సరిత, పీడీ డాక్టర్ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం లాలాచెరువులోని సిఆర్‌పిఎఫ్ 42వ బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని కమాండెంట్ ధర్మప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లాలాచెరువు నుంచి బెస్ట్ ప్రైస్ వరకు 216వ నెంబరు జాతీయ రహదారి పరిసర ప్రాంతంలో ప్రజలతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ ధర్మప్రకాష్ మాట్లాడారు. పరిసర ప్రాంతాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. కమాండర్లు మహేందర్ హెగ్డే, ఎకె.దీప, డిప్యూటీ కమాండెంట్ దినేష్‌కుమార్‌శర్మ, ఇన్‌స్పెక్టర్ శశికుమార్, పాల్గొన్నారు.

సమ్మెలోకి ప్రభుత్వ వైద్యులు

ప్రజాశక్తి-గోకవరం

డిమాండ్ల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నుంచి సమ్మెలోకి వెళ్లామని కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యులు తిరన్, నిఖిత తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ సమ్మెలో పాల్గొంటున్నామనిత తెలిపారు. పిహెచ్‌సి వైద్యుల న్యాయమైన హక్కుల కోసం సమ్మెను చేపడుతున్నామన్నారు. ప్రజలకు అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. ప్రజలకు వ్యతిరేకంగా కాకుండా, ప్రజల సేవలో ఉన్న వైద్యుల భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాల వల్ల గ్రామీణ వైద్యం కూడా కుంటుపడుతుందన్నారు. ప్రజలు దీన్ని గుర్తించి తమకు అండగా నిలవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమ్మె ప్రారంభమైందన్నారు. ఇందులో భాగంగా 26న ఆన్‌లైన్ రిపోర్టింగ్ సేవలు బంద్ చేశామన్నారు. 27న స్వచ్ఛ నారీ కార్యక్రమం, 104 సంచార చికిత్స సేవలు బంద్ చేస్తామన్నారు. 28న అధికారిక వాట్సప్ గ్రూప్ బహిష్కరణ, 29న అన్నీ పిహెచ్‌సిలో ఒపి సేవలు నిలిపేస్తామన్నారు. 30న జిల్లా కేంద్రాల్లో నిరసన, అక్టోబర్ 1న జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీలు, అక్టోబర్ 3 నుంచి విజయవాడలో నిరసన, నాయకుల నిరవధిక నిరాహార దీక్షలు నిర్వహిస్తారన్నారు.

డ్రోన్ పిచికారీతో ఉత్తమ సేద్యం

ప్రజాశక్తి- తాళ్లరేవు

డ్రోన్ ద్వారా పురుగుమందులు పిచికారీ చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, పురుగుమందుల వినియోగం తగ్గించవచ్చని వ్యవసాయ అధికారి ప్రశాంతి తెలిపారు. పి.మల్లవరం పంచాయతీలో పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారీ విధానాన్ని రైతులకు ప్రయోగం చేసి చూపించారు. వరి పొలంలో తీసుకోవలసిన నీటి యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా రసాయనాలు లేకుండా కిచెన్ గార్డెన్ పెంచుకోవాలన్నారు. రైతులు ధూళిపూడి వెంకటరమణ, దడాల సత్తికొండ, స్థానిక సర్పంచ్ పంపన రామకృష్ణ, విళ్ల సత్యనారాయణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, బాబు, నాగరాజు, దడాల ప్రసాద్, రామకృష్ణ, పాండురంగ, శ్రీను, గౌతం, డాక్టర్ బాబు, కష్ణ, బైరవమూర్తి, దడాల బుజ్జి బాబు, పాపారావు, నాగార్జున, వ్యవసాయ సిబ్బంది గౌతమి, ప్రియాంక, తేజేశ్వరి, అజయ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

సాయం అందజేస్తున్న రంగనాగ్

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ పరిధిలో 12వ వార్డు బలుసులపేటలో ఇటీవల వర్షం కారణంగా ఒక పెంకుటిల్లు కూలగా ఆ బాధిత కుటుంబానికి పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం కూటమి నాయకులతో స్థానిక బలుసులపేటలో ఇల్లు కూలిపోయి దీన స్థితిలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి కూలిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీశ్ మోహన్, అందుగుల జార్జి చక్రవర్తి, కాళ్ళ రవీంద్ర, సరోజ వాసు, గొల్తి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల అవినీతిపై విచారణ జరిపించాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

వైసిపి ప్రభుత్వంలో పేదలకు కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాల్లో భారీ అవినీతి అక్రమాలపై విచారణ చేయాలని శాసనసభలో ఎంఎల్ఎ సత్యప్రభ కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వందల ఎకరాల భూములను సేకరించి 120 లే అవుట్లు వేసినా 20 లేఅవుట్లలోనే ఇళ్ల నిర్మాణం జరిగిందని, మిగతా లే అవుట్లు అన్నీ నిరుపయోగంగా మారిపోయాయన్నారు. పేద ప్రజలకు ఇచ్చే ఇళ్ల స్థలాలు నివాసయోగ్యమైన ప్రదేశాలు కాకుండా, ముంపు ఉన్న ప్రాంతాలు, కొండ ఎగువ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలకు దూరంగా లబ్ధిదారులకు పనికిరాని ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్ల పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని అచ్చంపేట సమీపంలో 33/11 కెవి సబ్‌స్టేషన్ లైన్ వర్క్ కారణంగా పలు గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకూ అచ్చంపేట, కొప్పవరం, పనసపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు వీరన్నకు ఘన సత్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న దేవగుప్తపు వీరన్న ను సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. బ్రౌన్ పేట ఎలిమెంటరీ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వీరన్నను ఇన్‌ఛార్జి మున్సిపల్ చైర్‌పర్సన్ గోకిన సునీత దేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య, సీనియర్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ, పలువురు కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం అప్పాజీ గుప్తా పాల్గొన్నారు.

200 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి- కడియం

కడియం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ జి.రత్న మాధురి ఆధ్వర్యంలో 'స్వస్థ్ నారీ- ససక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆసుపత్రి వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ ప్రారం భించారు. పలువురు వైద్యులు ఈ శిబిరంలో సేవలందించారు. వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ పద్మ శిబిరంలో పాల్గొని, పర్యవేక్షించారు. వెలుగు బంటి నాని, కె.వెంకటేష్, సిహెచ్.ప్రభాకర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో వ్యవస్థాపకతపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీలో మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వ్యవస్థాపకత అవగాహన' కార్యక్రమం రెండు రోజుల పాటు ఆదిత్య యూనివర్శిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 240 మంది విద్యార్థులకు వ్యవస్థాపకత గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు రెండు రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి, వ్యవస్థాపకుడిగా ఉండాల్సిన లక్షణాలు, రిస్క్ మేనేజ్‌మెంట్ మరియు మార్కెటింగ్ సంబంధిత అంశాల గురించి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వెంకటకృష్ణ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్, డీన్ డాక్టర్ సంజీవ్ రావు, కో-ఆర్డినేటర్ చరణ్ సంజీవ్ పాల్గొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వెంకట కృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఔత్సాహిక పరిశ్రమవేత్తలకు అందిస్తున్న వివిధ పథకాలను ఉపయోగించి లాభాలను పొందాలని సూచించారు.

పాస్‌పోర్టు పడిపోయినది

జక్కంశెట్టి వెంకట రాజేష్, తండ్రి : జక్కంశెట్టి వెంకట కనకాచలం, ఇంటి నెం.2-11-8, బుక్కాపేట, పాటిమీద, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర. అను నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా పాస్‌పోర్ట్ (నెం.N2774318) ది.18-09-2025 న మా ఇంటి వద్ద నుండి నిడదవోలు సెంటర్ వద్ద గల జిరాక్స్ షాపు నకు జిరాక్స్ కాపీలకు వెళ్ళు సమయంలో పడిపోయినది. దొరికినవారు పైనతెలిపిన చిరునామాకు తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, SATTIBABU YEPUGANTI, S/o. Bhulokam, D.No. 1-232, Main Road, Vadapalli, Atreyapuram, East Godavari District, A.P., Pin: 533237. I have changed my name from YEPUGANTI SATHIBABU (Old Name) to SATTIBABU YEPUGANTI (New Name). Hence forth Iam being called SATTIBABU YEPUGANTI, S/o. Bhulokam, for all purpose.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏలూరు, ప॥గో॥జిల్లా
I.A.No. 623/2025 in O.S.No. 16/2025
Between:
శ్రీమతి పెనుబోతు రంగమ్మ ...పిటీషనరు/వాది
మరియు
శ్రీ మద్దిపాటి కృష్ణ కిషోర్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To:(టు)
రెస్పాండెంటు: నెం.2 :- శ్రీ వర్ధనీడు బసవరాజు, తండ్రి: సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 68 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 5-12, దూబచర్ల గ్రామం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.
పై నెంబరు గ్రంధములో గౌరవనీయులైన కోర్టు వారి ఆర్డరు ప్రకారం రెస్పాండెంటు నెం.2 కు ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు ప్రజాశక్తి పత్రికా ప్రకటనకు ఆర్డరు వేసినారు. కావున యిందలి రెస్పాండెంటు నెం.2 ది. 06-10-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేనియెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ సంజాయిషీ కోర్టు వారికి తెలియపరచుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
Kurapati Prithvi Raj
Rjy Advocate, Rjy
Date: 26-09-2025 Cell: 80198 26216

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏలూరు, ప॥గో॥జిల్లా
I.A.No. 1029/2025 in O.S.No. 16/2025
Between:
శ్రీమతి పెనుబోతు రంగమ్మ ...పిటీషనరు/వాది
మరియు
శ్రీ మద్దిపాటి కృష్ణ కిషోర్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To:(టు)
రెస్పాండెంటు: నెం.2 :- శ్రీ వర్ధనీడు బసవరాజు, తండ్రి: సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 68 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 5-12, దూబచర్ల గ్రామం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.
పై నెంబరు గ్రంధములో గౌరవనీయులైన కోర్టు వారి ఆర్డరు ప్రకారం రెస్పాండెంటు నెం.2 కు ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు ప్రజాశక్తి పత్రికా ప్రకటనకు ఆర్డరు వేసినారు. కావున యిందలి రెస్పాండెంటు నెం.2 ది. 06-10-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేనియెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై గౌరవనీయులైన పై కోర్టులో మీ సంజాయిషీ తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
Kurapati Prithvi Raj
Rjy Advocate, Rjy
Date: 26-09-2025 Cell: 80198 26216

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏలూరు, ప॥గో॥జిల్లా
O.S.No. 16/2025
Between:
శ్రీమతి పెనుబోతు రంగమ్మ ...వాది
మరియు
శ్రీ మద్దిపాటి కృష్ణ కిషోర్ మరియు వగైరాలు ...ప్రతివాదులు
To:(టు)
ప్రతివాది: నెం.2 :- శ్రీ వర్ధనీడు బసవరాజు, తండ్రి: సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 68 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 5-12, దూబచర్ల గ్రామం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.
పై నెంబరు గ్రంధములో గౌరవనీయులైన కోర్టు వారి ఆర్డరు ప్రకారం ప్రతివాది నెం.2 కు ఎన్ని సార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారు ప్రజాశక్తి పత్రికా ప్రకటనకు ఆర్డరు వేసినారు. కావున యిందలి ప్రతివాది నెం.2 ది. 06-10-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు గౌరవనీయులైన కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేనియెడల ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కోర్టువారి ఎదుట సంజాయిషీ తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
Kurapati Prithvi Raj
Rjy Advocate, Rjy
Date: 26-09-2025 Cell: 80198 26216

మహారాజశ్రీ అమలాపురం ప్రిన్సిపల్ జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 327/2023
Between:
Sri Pallapothu Nageswara Rao, S/o. Suryanarayana Murthy, Hindu, age 69 yrs, Business, D.No. 6-78, Pulletikurru (PO), Ambajipeta Mandal, Dr. B.R.A. Konaseema Dt., Amalapuram DMC. ...Plaintiff
AND
1. Sri Sanaboyina Uma Mahesh, S/o. Somanna, Hindu, age 37 yrs, Business, Gollagunta, Pulletikurru (PO), Ambajipeta Mandal, Dr. B.R.A. Konaseema Dist., Amalapuram DMC.
2. Sri Koppisetti Venkateswara Rao, S/o. Subba Rao, Hindu, age 42 yrs, Business, Gollagunta, Pulletikurru (PO), Ambajipeta Mandal, Dr. B.R.A. Konaseema Dist., Amalapuram DMC. ...Defendants
పై నెంబరు దావాలో 1వ ప్రతివాదికి దావా సమనులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు గాను ది. 07-10-2025వ సం॥న వాయిదా అయివున్నది. కనుక పై నెంబరు దావాలో 1వ ప్రతివాది వాయిదాకు ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేని యెడల 1వ ప్రతివాది పరోక్షమున తీర్మానించబడును.
V.R.VIDYA SANKARAM
అమలాపురం Advocate for Plaintiff
26-09-2025 Amalapuram

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరు గ్రామానికి చెందిన లక్కం నాగేశ్వరరావు పాస్‌పోర్ట్ నెం. B6747828 తీసుకొని జిరాక్స్ నిమిత్తం సెంటర్‌కు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
అడ్రస్: లక్కం నాగేశ్వరరావు
S/o. లక్కం సత్యనారాయణ
డోర్ నెం: 5-7, మంచినీళ్ల చెరువు గట్టు, కానూరు గ్రామం, పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 7680982246

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కానూరు అగ్రహారం గ్రామానికి చెందిన పిల్లి వీరస్వామి, పాస్‌పోర్ట్ నెం. P3736008 తీసుకొని జిరాక్స్ నిమిత్తం కానూరు సెంటర్‌కు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
అడ్రస్: పిల్లి వీరస్వామి
S/o. పిల్లి చిన సుబ్బారావు
డోర్ నెం: 3-109, దుర్గమ్మ గుడి వీధి, కానూరు అగ్రహారం గ్రామం, పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 7093309728

ఒరిజినల్ దస్తావేజు పోయినది

గోనుగుంట్ల దిలీప్‌కుమార్, S/o. వెంకటరావు, 104, గ్రీన్ ఎలిగెన్స్ అపార్ట్‌మెంట్స్, కదు బీసనహల్లి రోడ్, బెంగళూరులో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు 5245/2017, ది. 23-09-2017 పిడింగొయ్య సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు ది. 22-09-2025వ తేదీన నేను ప్రకాశ్‌నగర్ నందు బ్యాగ్‌లో పెట్టుకొని బైక్‌పై వెళ్తుండగా బ్యాగ్‌తో సహా పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల క్రింది ఫోన్ నెంబర్స్ నందు తెలియపర్చ వలసినదిగా కోరుచున్నాము. తెలియపర్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.
జి.దిలీప్‌కుమార్
సెల్: 9176099143, 9705180224

ఒరిజినల్ టి సి పోయినది

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామంలో వసంత కాలనీకి చెందిన అనిశెట్టి భవాని కృష్ణ, జూలై 10-2017వ తేదీ నుండి అక్టోబర్ 5 - 2020 వరకు ఏలూరు జిల్లాలో సిహెచ్.ఎస్.డి.ఎస్‌టి. తెరిసాస్ కాలేజ్ ఫర్ ఆటానమస్ ఏలూరు నందు బిఎస్సి చదివిన టిసి నెంబర్: 4340, స్టడీ, కాండాక్ట్, కలిగి వున్న ఒరిజినల్ సర్టిఫికెట్, 10-9-2025వ తేదీన వసంత కాలనీ నుండి నల్లజర్ల సెంటర్లో ఫోటో స్టార్ట్ నిమిత్తం కవర్లో పెట్టుకుని మోటార్ సైకిల్ పై వెళుతూ ఉండగా మార్గమధ్యంలో పడిపోయినది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.
అడ్రస్: అనిశెట్టి భవాని కృష్ణ
S/o. సుబ్రహ్మణ్యం
డోర్ నెంబర్/10-187. వసంత కాలనీ దూబచర్ల -నల్లజర్ల మండలం
తూర్పుగోదావరి జిల్లా. పిన్-534112
ఫోన్ నెంబర్. 9502074385

వేలం ప్రకటన

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P. No.103/2023 in O.S.No.518/2018
Between:
Sunkara Prabhakara Rao ...DHr
and
1) Thippala Srilakshmi
2) Koyya Jyothi
3) Koyya Maheswari Naga Venkata Rama Devi
4) Koyya Yaswanth Sai Krishna Kumar
5) Koyya Govindamma ...JDrs
పై నెంబరు అమలు గ్రంధములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.17-10-2025 తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.
SCHEDULE: East Godavari District, Tallarevu SRO, Gorripudi Village, Wet Land S.No.353, Ac.0.20 cents out of Ac. 0.30 cents situated within the following boundaries:
East: Punta Road, West: Remaining land of Vendors i.e.,Grandhi Seetha and others, North: Path Way, South: Land of Punyamanthula Satyam
The property situated within the above boundaries with all kinds of easementary rights etc.
DHr Value: Rs.5,00,000/-
Amin Value: Rs.6,00,000/-, JDr Value: Not given
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

ప్రకటన

మా క్లయింట్లు తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి పట్టణం, డో.నెం: 44-10-28 రు కాపురస్థులు ఎస్.కె.సుభాన్ సాహెబ్ గారి కుమారులు (1) షేక్ రసూల్ అహమ్మద్ (2) షేక్ సమీర్ అజీజ్ వలీ గార్లు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్నందికి తెలియజేయునది.
మా క్లయింట్స్ గ్రేట్ గ్రాండ్ మదర్ (లేట్) షేక్ మీరా సాహెబ్ గారి భార్య షేక్ బేగం అలియాస్ షేక్ బేగం బీబీ సాహెబ్ గారి ఆస్థి అనగా రాజమండ్రి సబ్ రిజిష్టార్ వారి ఆఫీసులో ది 17-6-1969 వ తేదీన షేక్ లాల్ సాహెబ్ గారి నుండి క్రయ దస్తావేజు నెం: 2174/1969 రీత్యా ఆమె పేరున రిజిష్టరు కాబడి ఈ దిగువ షెడ్యూలు గల ఆస్థి ఆమె ఆస్థియై వున్నది.
షెడ్యూలు ఆస్థి
తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబుడి, రాజమండ్రి మున్సిపాల్టీకి చెందిన అన్నపూర్ణమ్మపేట, డో.నెం: 44-10-28 రు టి.యస్ నెం: 1920 రు లో గల 68.1 చ॥గ॥ విస్తీర్ణంలో గల పెంకుటిల్లు హద్దులు: తూర్పు: మీరా సాహెబ్ - 9.30 మీ॥లు. దక్షిణం: ఎమ్. సత్యనారాయణ - 6.10 మీ॥లు. పడమర: ఎస్.కె. షాజహాన్ - 9.30 మీ॥లు. ఉత్తరం: రోడ్డు - 6.10 మీ॥లు.
సదరాస్థిని షేక్ బేగం బీబాసాహెబ్ గారు మా క్లయింట్స్ పేరున ది 11-12-2024వ తేదీన విల్లు వ్రాయించి రాజమండ్రి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో డాక్యుమెంట్ నెం: 551 ఆఫ్ బుక్ 3 2024 రు గా రిజిష్టరు పర్చినారు. షేకీ బేగం బీబీ సాహెబ్ గారు ది 04-08-2025 న స్వర్గస్థులైనారు. విల్లు అమలులోనికి వచ్చి మా క్లయింట్స్ కు సదరాస్థి సంక్రమించి మా క్లయింట్ ఆస్థియై వున్నది. మా క్లయింట్స్ తప్ప ఇంకెవరికి సదరాస్థి పై ఏ విధమైన హక్కు లేదు. ఇతరులెవరైనా సదరాస్థిపై లావాదేవీలు జరిపినా అవి చెల్లుబాటు కావు. నష్టపోవుదరని ఇందు మూలంగా యావన్నందికి తెలియజేయడమైనది.
ఎ.వి.రవికుమార్, అడ్వకేట్,
డో.నెం: 85-2-7/2, వి.ఎల్.పురం, రాజమండ్రి, సెల్: 9326299555

ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, రాజమండ్రి మఠం వీధి కాపురస్తులు ప్రగడ సురేఖ, D/o. సూర్యనారాయణమూర్తి అను వారు రిజిస్టరు క్రియ దస్తావేజు నెం. 11240/2023, ది. 04-10-2023 శీలా వీరభద్రరావు వారి భార్య అయిన శీలా సత్యవతి దేవి గారి నుండి షెడ్యూలు దాఖల స్థిరాస్తిని క్రియం చెందియున్నామని మరియు షెడ్యూలు దాఖల స్థిరాస్తి శీలా వీరభద్రరావు గారి తల్లి గారైన శీలా అప్పలకొండమ్మ అలియాస్ అప్పలకొండ గారి స్వార్జితం బాపతు ఆస్తి అనిని సదరాస్తిని వారు రిజిస్టరు క్రియ దస్తావేజు నెం. 2184/1964, ది. 06-07-1964 బట్లంకి తలుపులమ్మ వగైరాల నుండి క్రియం చెందియున్నారని తెలిపియున్నారు. మరియు లేటు శీలా అప్పలకొండ, W/o. లేటు వీరభద్రస్వామి గార్లకు శీలా వీరభద్రరావు ఒక్కడే సంతానం అనిని, ఆస్తికి ఒక్కరే వారసులని తెలిపియున్నారు.
కావున సదరాస్తిపై ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, మెయిన్ బ్రాంచి, రాజమండ్రి వారు కాపురస్తులు ప్రగడ సురేఖ, సూర్యనారాయణమూర్తి గారు తెలిపిన క్రియ దస్తావేజు హామీపై అప్పు దరఖాస్తు చేసియున్నారు. ఎవరికైనా రిజిస్టరు క్రియ దస్తావేజు నెం. 11240/2023 పై అభ్యంతరములు ఉన్న యెడల వారం రోజులలో బ్యాంకు వారికి వ్రాత పూర్వకముగా తెలియపర్చవలెను. 7 రోజుల తరువాత ఎవరికి ఎట్టి అభ్యంతరములు రిజిస్టరు క్రియ దస్తావేజుపై లేవని బ్యాంకు వారు తీర్మానించి దస్తావేజుల తనఖా హామీపై అప్పు యివ్వబడును.
షెడ్యూలు దస్తావేజు నెం. 2184/1964
తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబు రిజిస్ట్రరీ, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ 11వ వార్డు, జాంపేట, మఠం వీధిలో పాత డోర్ నెం. 11/327 కు సరి అయిన ప్రస్తుత డోర్ నెం. 27-6-9 రెండు గదులు, రెండు వసారాలతో యిందుకు మాకు క్రియపర్చిన పశ్చిమ దిశ 'ఎ' షెడ్యూలు ఆస్తికి హద్దులు.
తూర్పు: పై ఆస్తిలో మేము మినహాయించుకుని మాకు హామీగా ఇచ్చిన 'బి' షెడ్యూలు దాఖల ఆస్తికి, ఈ క్రియాస్తికి మధ్య జాయింటు ఉమ్మడి గోడ కొంత, నివేశన స్థలం కొంత - 56-0. దక్షిణం: బత్తుల గౌరీశ్వరమ్మ, కాళెపు వెంకట రత్నమ్మ గార్ల పెరటు గోడ - 13-8. పడమర: అరవ గంగరత్నం గారి ఇంటి స్థలం - 56-0. ఉత్తరం: రాజ వీధి - 13-8. మొత్తం: 85 చ॥గ॥
డి.వి.కె.ఎస్.ఎమ్.ప్రసాద్
లీగల్ అడ్వైజర్, ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాజమండ్రి